**<u>ఉక్రయిన్ పై ప్రకటన</u>**

మార్చ్ 6, 2014

ఈ మధ్య కాలము లో ఉక్రయిన్ లో జరిగిన అనేక అమాయక ప్రజల ప్రాణ నష్టము మరియు ప్రభుత్వ మార్పిడి లతో సహ అన్నీ సంఘటనలను భారత్ దగ్గరగా గమనిస్తున్నది. ఈ సంఘటనల ద్వారా పెరిగిన ఒత్తిడి వల్ల , ముఖ్యముగా ఉక్రయిన్ లోని అనేక ప్రాంతములలో ఉన్న 4,000 మంది విధ్యార్థుల తో కలిపి వుంటున్న 5,000 పైగా భారతీయ నాగరికుల ను దృష్టి లో వుంచుకొని, మాకు ఆందోళన కలిగిస్తుంది. ప్రస్తుత పరిస్తితి ని చక్కదిద్దెందుకు జరుగుతున్న కృషిని మేము స్వాగతిస్తున్నాము మరియు ఉక్రయిన్ ప్రజల ఆశలకు అనుగుణముగా ఉక్రయిన్ అంతర్గత విభేదాలకు సరైన పరిష్కారం వస్తుందని ఆశిస్తున్నాము. ఈ సందర్భములో, ఓ సరైన ప్రజాస్వామ్య ప్రక్రియ వల్ల స్వేచ్ఛాపూరిత మరియు పారదర్శక ఎన్నికల జరిగి అందర్నీ కలుపుకొనే సంఘము కొరకు ప్రయత్నము చాలా అవసరము. సమగ్ర చర్చల ద్వారా ఉక్రయిన్ మరియు వారి పక్క దేశముల మధ్య విషయాల పరిష్కారానికి నిజాయతి తో కూడిన నిరంతర దౌత్య యత్నాల కొరకు భారత్ పిలుపు నిస్తుంది.

న్యూ ఢిల్లీ

మార్చ్ 6, 2014